నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | నవంబర్ 23. 2024 | www.navatelangana.com

అనిరుధ్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి.

- సేవాదళ్ నియోజకవర్గ ఇంచార్జి సురేందర్ గౌడ్

నవతెలంగాణ- నవాబ్ పేట



జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని జడ్చర్ల నియోజకవర్గ సేవాదళ్ ఇంచార్జి చింతకింది సురేందర్ గౌడ్ అన్నారు.ఎమ్మెల్యే పదవి రాకముందు నుంచే గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల సంక్షేమం కోసం సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం ఆర్థిక పరమైన పరిజ్ఞానం కలిగి ఉండి విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన లాంటి ఎన్నో రకాలుగా సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేశారు. పార్టీకి కష్టకాలంలో వెన్నంటి ఉండి కార్యకర్తలకు అండగా నిలిచారని తెలిపారు.కావున మంత్రి పదవి ఇస్తే ఆ పదవికి న్యాయం చేసే విధంగా పనిచేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందుతారన్నారు.

నూతన డీఈఓకు టీఎస్‌యూటిఎఫ్ స్వాగతం

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



నూతనంగా డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఏ ప్రవీణ్ కుమార్‌ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శుక్రవారం జిల్లా శాఖ బొకేతో స్వాగతం పలుకుతూ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా డీఈఓతో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ మాట్లాడుతూ గత బదిలీలలో జరిగిన ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ స్పౌస్ అవకతవకలపై చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, గత బదిలీలలో పండితులకు జరిగిన పొరపాట్లను సరిదిద్దాలన్నారు. పాలన వ్యవస్థను అవినీతి అక్రమాలు లేకుండా చక్కదిద్దాలని కోరారు. అదేవిధంగా గత లిపార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసిన కాలానికి సంపాదిత సెలవులను(ఈ ల్స్)మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరగా, వెంటనే ఉత్తర్వులు ఇస్తానని తెలిపారు.విద్యాశాఖను సరైన మార్గంలో నడపాలని, నీతి నిజా యితీగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, కోశాధికారి వీ భాస్కర్, జిల్లా కార్యదర్శులు శివరాజ్, అజయ్,సుదర్శన్, హేమంత్ వివిధ మండలాల నాయకులు జావే ద్ రాములు అత్తర్ హుస్సేన్, శంకర్ నాయక్ రాములు శివకుమార్, శంకరయ్య పాల్గొన్నారు.

వరిగింది

కూలీలు రాక యంత్రాలు లేక వరి పంట సాగు చేసిన రైతులు నష్టాల పాలవుతున్నారు. ఆరుగాలం కష్టం చేసి ఇంటికి వచ్చే దశలో వరి పంట నేలపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా కురిసిన వర్షాలకు వరి పొలం నీటితో నిండి పోయింది.నేల తడి ఆరకపోవడంతో వరి పంట యంత్రాల చేత కోయడం కుదరదు. ముఖ్యంగా హార్వేస్టర్ పొలంలో దిగబడి పోతుంది. వరి చేను కోయడానికి కూలీలు రావడం లేదన్నారు. గ్రామాలల్లో కూలీలు పత్తి తీయడానికి వెల్తున్నారు. వరి చేను కోత అంటేనే విముఖత వ్యక్తం చేస్తున్నారు. దీంతో చేతికి వచ్చిన వరి పంట పంటపొలంలోనే కుల్లారిపోతుందని రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- ఆరుగాలం కష్టం నేలపాలు
- అధిక వర్షాలతో పెరిగి వరిగిన వరి
- చేతికి వచ్చిన పంట నేలపాలు కావడంతో రైతుల ఆందోళన
- కూలీలు లేక యంత్రాలు నష్టాల పాలవుతున్న రైతులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జిల్లాలో వరి సాగు కోతకు సిద్ధం అయ్యింది. అయితే వర్షం నీళ్ల ఇంకా పొలంలో తడి ఆరలేదు. దీంతో యంత్రాల చేత వరి కోతలు చేయడం కుదురదు. జూన్ మొదటి వారంలో నారు పోసిన పంట చేలు కోతకు సిద్ధమ య్యాయి. కాని భూమిలో తడి ఉండటం చేత యంత్రాల చేత కోయడం కుదరడం లేదన్నారు. ఇక కూలీలు సైతం వరి కోతకు రావడానికి వెనకాడుతున్నారు. దీంతో గాలికి వరి వెన్ను విరిగి నేలపై ఒరిపోతున్నదన్నారు. ఒరిగిన వరి పంట విత్తనాలు మొత్తం భూమిపై రాలే అవకాశాలు ఉన్నాయి. భూమిపై వరిగిన వరి పంట ఇటు యంత్రాలకు కోయడానికి రాదన్నారు.బలవంతంగా కోసినా...వరి విత్తనాలు భూమిపై రాలే అవకాశాలు న్నాయన్నారు. ఊరికి ఒక యంత్రం ఉంటే వరి కోతలు ఆలస్యం అయ్యే అవకాశాలున్నాయి. అందుకే ప్రభుత్వమే ఇజీఎస్ ద్వారా వరి కోతలు కోసేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయ కులు కోరారు.

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 8 లక్షల ఎకరాలకు పైగానే వరి పంటను సాగు చేశారు. నాగర్ కర్నూల్‌లో 4 లక్షలు, వనపర్తిలో లక్షన్నర, గద్వాలలో లక్ష ,మహబూబ్‌నగర్‌లో లక్ష,నారాయణపేటలో 50 వేల ఎకరాలు సాగుచేశారు. అత్యధికంగా జూన్ మొదటి వారంలో సాగు చేసిన పంటలే అధికంగా ఉన్నాయి. ముందుగా సాగు చేసిన పంటలకు వర్షం దెబ్బ తగిలి భూమిపై ఒరిగిపోతుంది.ఈ పంటలను వరితో కోసినా.. కూలీలతో కోసినా...వడ్లు రాలిపోయే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘం నాయకులు కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

నేలకొరిగి వరి పంట దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి రైతులకు ఆదుకోవాలి.ముఖ్యంగా అధిక వర్షాలకు నేలకూలిన పంట పొలాలనుర పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలి.ఉపాధి పథకంలో భాగంగా వరిని పంటను కోస్తే రైతులకు ప్రయోజనం ఉండే అవకాశాలున్నాయి. ప్రభుత్వమే వరి రైతులను ఆదుకోవాలి.

బాల్‌రెడ్డి,
రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, వనపర్తి



ప్రభుత్వం పైన విషం చిమ్మే ప్రయత్నం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రభుత్వం పైన విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా చిన్న పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న మాగనూరు హాస్టల్ విద్యార్థులను ఆయన పరామర్శించారు. వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని,వారికి అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ను వంట సామాగ్రి ని ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులు క్రితం మాగనూరు కు చెందిన హాస్టల్ విద్యార్థులు అక్కడ హస్టల్ లో ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి లో చేరడం జరిగిందని, విద్యార్థులకు అందించిన అల్పాహారం లో ఏవో పురుగులు వచ్చాయని కొందరు కావాలని ఆస్పత్రి కి వచ్చి ఆందోళన చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఇతర అధికారులు ఆసుపత్రి కి వచ్చి క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులు పూర్తిగా కిచెన్ ను , భోజనానికి వినియోగించే వస్తువులను బియ్యం, పప్పులు అన్నింటినీ పరిశీలించడం జరిగిందని, ఆసుపత్రి లో రోగులందరికీ ఇక్కడ నుంచే ఆహారం అందిస్తుంటే కేవలం ఒకే ఒక్క విద్యార్థికి మాత్రమే పురుగులు రావడం జరిగింది అని, దానిపైన పూర్తిగా విచారణ చేస్తామని తెలిపారు.ఒకవేళ అధికారుల తప్పిదం ఉంటే చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. వైద్యులు చాలా మంచి వైద్యం అందిస్తున్నారని, కావాలనే కొందరు ప్రభుత్వం పైన, ప్రభుత్వ యంత్రాంగం పైన విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆందోళనకరంగా ఆస్పత్రి కి వచ్చిన విద్యార్థులను అక్కున చేర్చుకుని ఆసుపత్రి లో చేర్పించుకొని, వారికి మంచి వైద్యాన్ని అందించారని, వైద్యుల కృషి వల్లనే ఆపదలో ఉన్న విద్యార్థులు ఆరోగ్యంగా బయటపడ్డారన్నారు. ఇంకా ఇద్దరు తప్ప మిగతా అందరూ కూడా పూర్తి ఆరోగ్యవంతులుగా రిపోర్ట్స్ రావడంతో వారిని పంపించారని, మిగిలిన ఇద్దరికి కూడా మంచి వైద్యం డాక్టర్లు అందిస్తున్నారని వారికి కూడా ఎలాంటి అపాయం లేదని రిపోర్టు వచ్చాక వారిని కూడా డిస్చార్జ్ చేస్తామని ఆయన చెప్పారు.ఎమ్మెల్యే ,ఆస్పత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, సాదుల్లా ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ ఖాజా పాష, నాయకులు ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

బీసీ లకు జీవనోపాధి చూపించాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్‌నగర్

బీసీలకు జీవనాధారం చూపిం చాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో ఐడిఓసి ,జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఏర్పాటు చేసిన బహిరంగ విచారణ సమా వేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 3 కోట్ల మంది దాకా ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 5 లక్షలకు మించకుండా ఉంటుందని, ఎటు చూసినా 2-3శాతం వరకు మాత్రమే ఉద్యోగాలు వస్తాయన్నారు. కాబట్టి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు, విద్యా అవకాశాలు ఎక్కువగా కల్పించి అనేక కోట్ల మంది బిసి సోదరులకు జీవనాధారం చూపించాల్సిన బాధ్యతను ప్రభుత్వానికి మీ ద్వారా బలంగా తెలియజేయాలని కోరారు. గతంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంగా ఉండడం చేత,ఈ నగరంతో ఉన్న అనుబంధం తోటి వివిధ ప్రాంతాల నుంచి బాలికలు చదువు నిమిత్తం ఇక్కడికి వస్తున్నారని, ఇప్పటి వరకు నేను కూడా చాలా హాస్టల్స్ సందర్శించిన సందర్భంలో అక్కడ చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు. కాబట్టి బాలికల కోసం మరికొన్ని హాస్టల్స్ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి మీ ద్వారా నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే మహబూబ్ నగర్ లో బాలికల కోసం ఇప్పటి వరకు కేవలం ఒక్కటే డిగ్రీ కళాశాల ఉందని, ఇంకా రెండు డిగ్రీ కళాశాల ఆవశ్యకత ఉందని, ఈ మధ్యనే ఐటిఐ లను (అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు) ఏటిసి సెంటర్లు గా మార్చుకోవడం జరిగిందని తెలిపారు. అక్కడ చదివే విద్యార్థులకు స్టైఫండ్ ను కనీసం 5000/- రూపాయలను ఇస్తే పేద విద్యార్థులకు సహాయం చేసి వారికి మేలు చేసినట్లు అవుతుందని ఆయన తెలిపారు. అలాగే బీసీలకు జనాభా ప్రాతిపదికన నిధులను విధిగా కేటాయించి వారివారి అభివృద్ధి కి ఖర్చులు చేయాలని కమిషన్ సభ్యులను ఆయన కోరారు.

శీతాకాల పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ- జడ్చర్ల



శీతాకాల పార్లమెంట్ సమావేశంలో బీసీబిల్లును ప్రవేశ పెట్టాలని బీసీ జాగృతి సేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర సింహులు అన్నారు. జడ్చర్ల పట్టణం లోని విద్యావనరుల కేంద్రం ముఖ్య నాయకులు సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 5 నుంచి ప్రారంభమయ్యే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. జనవరి నుంచి ప్రారంభమయ్యే దేశ జనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మల్లెబోయినపల్లి గోపాల్,పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య సహాయకార్యదర్శి, కురువగడ్డపల్లి నాగేష్ పాల్గొన్నారు.

టీకాలు ఇవ్వని పిల్లలను గుర్తించాలి

నవతెలంగాణ - మిడ్జిల్

గ్రామాలలో, తండాలలో చిన్నపిల్లలకు టీకాలు ఇవ్వని పిల్లలను గుర్తించి తప్పిపోయిన వారందరికీ టీకాలు ఇవ్వాలని డాక్టర్ శివకాంత్ వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రొటీన్ ఇమ్మైజేషన్ పై ఎంఎల్ హెచ్ పి , సూపర్‌వైజర్ హెల్త్ అసిస్టెంట్లకు , ఏఎన్ఎం ,ఆశ వర్కర్లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి డాక్టర్ శివకాంత్య పాల్గొని మాట్లాడారు.. ప్రతి ఆశా కార్యకర్త రోజుకు 25 నుంచి 30 ఇండ్లు సర్వే చేస్తూ టీకాలు ఇవ్వని పిల్లలు ఎవరైనా ఉంటే వారిని వైద్య సిబ్బంది గుర్తించాలని సూచించారు. ఈ సర్వే శనివారం నుంచి ప్రారంభించి వారం రోజులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి

నవతెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, భద్రత,రోగి సంరక్షణ,సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌కి ఏఐటీయూసీ అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖు నాడే వేతనాలు అందిస్తున్న మాదిరిగానే ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు కూడా క్రమం తప్పకుండా కాంట్రాక్ట్ లేబర్ యాక్ట్ ప్రకారం ప్రతినెల ఏడవ తేదీ లోపు వేతనాలు అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ నేతలు కార్మికులు వై.రంగన్న, అంజలయ్య, శ్రీను,గంగాధర్, ప్రవీణ్, నాగమణి, వరలక్ష్మి, యాదమ్మ, మంజుల, అంజలమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

సమగ్ర సర్వే బీసీల జీవితాలలో వెలుగులు

- రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్
- వినతులు స్వీకరణ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేలో బీసీల శాతం తేలి వారిని రాజకీయ ఆర్థికంగా ముందుకు తెచ్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా పర్యటన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ బీసీ సంఘాల నుండి ఫిర్యాదులను స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బీసీ. సంఘాలు,వ్యక్తులు, మైనార్టీ వర్గాల నుండి స్వీకరించిన వినతులు, అభిప్రాయాలు,సూచనలు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అన్నారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లోతెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది.ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు,వ్యక్తులు ,సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో శుక్ర వారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాకు చెందిన బీసీ సంఘాలు, వ్యక్తుల నుండి 135 వరకు వినతులు అఫిడవిట్ రిజిస్టర్ చేసుకొన్నారని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంట ింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని అన్నారు. జంట నగరాలు తప్ప మిగతా జిల్లాల్లో 85 నుండి 90 శాతం సర్వే పూర్తి అయిందని అన్నారు.నిన్నటి వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ లో 94 శాతం,వనపర్తి జిల్లాలో 88 శాతం, నాగర్ కర్నూల్ జిల్లాలో 84.2 శాతం, జోగులాంబ గద్వాలలో 94 శాతం, నారాయణపేటలో 92.5 శాతం పూర్తి అయి ందని తెలిపారు.ఓటర్ జాబితా ప్రకారం కాకుండా ఇంటి ంటికీ వెళ్లి సమగ్ర వివరాలు ప్రశ్నావళి రూపంలో సేకరించడం జరుగుతుందన్నారు. సేకరించిన సమాచారం ప్రశ్నావళి ఫారంలు భద్రపరచడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా తప్పుడు సమాచారం నమోదు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన స్పష్టం చేశారు.మహబూబ్ నగర్ లో నిర్వహి ంచిన బహిరంగ విచారణలో అనేక వినతులు వచ్చాయని అన్నారు.మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జోగులాంబ గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి తదితరులు వచ్చి కూడా వారి అభిప్రాయాలు సూచనలు చేశారనీ తెలిపారు. .మేదర కులస్తులు చట్ట ప్రకారం వెదురు వృత్తి లో ఉన్న వారికి 2000 వెదురు కర్రలు అంద చేయాలని సూచించారని తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు మాట్లాడుతూ బీసీ కమిషన్ ప్రజల వద్దకు వెళ్లి బీసీల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసు కొని వారి అభ్యున్నతికి కృషి చేయడం సంతోషకర మన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, గద్వాల రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,, లు,మహబూబ్ నగర్ జిల్లా బీసీ.సంక్షేమ అధికారిణి ఇందిర, నాగర్ కర్నూల్ జిల్లా బీసీసంక్షేమ అధికారి ఖాజా నజీమ్ అలీ,వనపర్తి బీసీ.సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి,గద్వాల బీసీ.సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు,అర్‌డిఓ నారాయణ పేట రాం చంద్ర నాయక్,బీసీ.సంక్షేమ శాఖ అధికారి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే డాటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ- నవాబ్‌పేట



సమగ్ర సర్వే వివరాలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా మొబిలైజింగ్ అధికారి బాలు యాదవ్ అన్నారు. యన్మంగండ్ల , ఎంఆర్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డాటా ఎంట్రీ విధానాన్ని జిల్లా మొబిలైజింగ్ అధికారి బాలు యాదవ్ మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ ఎంపీఓ భద్రు నాయక్ ఎంఈఓ నాగ్య నాయక్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే వివరాలు తప్పులు లేకుండా నమోదు చేసి డాటా ఎంట్రీ విధానాన్ని పొందుపర్చాలన్నారు.అనంతరం అక్షయ పాత్ర ద్వారా విద్యార్థులకు సరఫరా అయ్యే అన్నం కూరలను పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు ఆదేశాలిచ్చారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ - మిడ్జిల్



అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందో అనే మాట ఎంత నిజమో దానిని ఉపయోగించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన మనకు అది ఎంతో ప్రమాదం కలుగజేస్తుందని అగ్నిమాపక శాఖ జడ్చర్ల ఇంచార్జ్ లక్ష్మీకాంతి రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాద సమయంలోనే కాకుండా వరదలు, రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాలు, భూకంపాలు ,పకృతి వైపరీతుల సమయంలో కూడా ప్రజలకు సేవ చేయుటకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. గ్రామంలో సిలిండర్ ఆయిల్ మంటలు ఏర్పడినప్పుడు మంటలను ఎలా ఆర్పాలానే అనేదానిపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ తిరుపతయ్య, కళాశాల సిబ్బంది చరన్, సుగ్నేష్, అగ్నిమాప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌పై చర్య తీసుకోవాలి : బీఎస్పీ

నవతెలంగాణ -నవాబ్ పేట..



హాస్టల్ వార్డెన్‌పై చట్టపరమైన చర్య తీసుకోవాలని, మండల పరిధిలోని ఎన్మనగండ్ల గ్రామంలోని ఎస్సీ హాస్టల్ని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు.హాస్టల్ లోని సమస్యలపై, అక్కడ జరుగుతున్న లోపాలపై ఆయన మీడియాతో మాట్లాడారు.హాస్టల్లో పాములు తిరుగుతుండడం ప్రత్యక్షంగా చూశానని, హాస్టల్ వాచెమెన్ కృష్ణయ్య గుట్కాలు పాన్ పరాగులు తింటూ వంట పని చేస్తూ అక్కడే ఉమ్మేస్తూ నిర్లక్ష్యంగా వంట పని చేస్తున్నాడని తెలిపారు. హాస్టల్లో జూన్ నుండి ఇప్పటివరకు పదవ తరగతి విద్యార్థులకు చెప్పాల్సిన నాలుగు సబ్జెక్టులు ట్యూషన్స్ ఇప్పటివరకు చెప్పించడం లేదన్నారు. కరెంటు సౌకర్యం సరిగా లేక విద్యార్థులు రాత్రి సమయాల్లో మూత్రాలకు వెళ్లడానికి భయపడుతున్నారు.ప్రభుత్వ నుండి విద్యార్థులకు వచ్చే ఎలాంటి సౌకర్యాలను కూడా పూర్తిస్థాయిలో అందించకపోవడం వార్డెన్ నిర్లక్ష్యమేనని ఆయన అన్నారు. బాత్రూంలో నుంచి చెడువాసన రావడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.డైనింగ్ హాల్ సౌకర్యంగా లేనందున విద్యార్థులు నేలపైనే కూర్చొని భోజనం చేస్తున్నారని తెలిపారు. .హాస్టల్ వార్డెన్ యొక్క నిర్లక్ష్యం వల్ల హాస్టల్లో చాలా రకాల సమస్యలు ఉన్నాయని ఆయన మండిపడ్డారు.కావున వెంటనే అతనిపైన చట్టపరమైన చర్య తీసుకోవాలని,లేని యెడల పై అధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజు అలాగే ఇంచార్జ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు బాలకిష్టయ్య గౌడ్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఆదర్శ కమ్యూనిస్టుగా బాలకిష్టయ్య గౌడ్' జీవితం గడిపారని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు కే గోపాల్ అన్నారు. శుక్రవారం బాలకృష్ణ గౌడ్ 17వ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ్ సారు పేరుతో స్పోకెన్ ఇంగ్లీష్, ప్రోగ్రాం పెట్టాలని అనుకోవడం జరిగిందన్నారు. మహిళలకు కుట్టు మిషను నేర్పే ప్రోగ్రాం నేర్పించాలని అనుకోవడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యలు ఎక్కడ ఉన్న స్పందించి అండగా నిలిచేవారని గుర్తుచేశారు.టీచర్ ఉద్యోగాన్ని వదిలి విలువలు కలిగిన కమ్యూనిస్టు పార్టీలో చేరారని తెలిపారు.గౌడ్ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) సీరియల్ నాయకులు రాం రెడ్డి , రాందాస్,కురుమూర్తి, పద్మ, పాల్గొని ప్రసంగించారు. గౌడ్‌సార్ వర్ధంతి సభకు సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి చంద్రకాంత్ వీరాంజనేయులు, వి కురుమూర్తి , రాజ్ కుమార్, భరత్, గోనెల రాములు, ఆనందు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘ టిద్దాం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను కార్మికులంతా ఐక్యమై ప్రతిఘటిద్దామని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ నెల 26వ నిర్వహించనున్న మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ముందుగా సీఐటీయూ ,ఐఎన్టీయూసీ ,ఏఐటీయూసీ, టీయూసీఐ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మార్కెట్ యార్డులో హమాలీ కార్మికులతో కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి ,టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు ,కార్మికులు, రైతులు ,వ్యవసాయ కూలీలు అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26000 అమలు పరచాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ విధానాన్ని ఉపసంహరించాలని, పెన్షన్ 10వేల అందరికీ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపి రక్షణ రైల్వే, ఆరోగ్యం, విద్యా విద్యుత్తును ప్రైవేటీకరించకుండా, గృహాలకు ఉచిత విద్యుత్ 300 యూనిట్స్ వరకు ఇవ్వాలని ,స్మార్ట్ మీటర్స్ ను నిషేధించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాన్ని కార్పొరేటైజేషన్ చేయడానికి తీసుకున్న డీజీటల్ వ్యవసాయ మిషన్ జాతీయ సహకార విధానంలో భాగంగా ఐసీఏఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ పరిశోధన ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. భూసేకరణ చట్టం 2013లో పకడ్బందీగా అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టం 2006ను పటిష్టంగా అమలుపరచాలన్నారు. హక్కు పత్రాలు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు అమలు చేయాలని తెలిపారు. నవంబర్ 26న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, నాగరాజు, వెంకటయ్య సత్తి, ఆంజనేయులు, గిరి, తదితరులు పాల్గొన్నారు

మల్లన్నసాగర్ కంటే అధిక పరిహారం

- సీఎం నియోజకవర్గం కావడం వల్లే లగచర్లపై రాద్ధాంతం
- బీజేపీ, బీఆర్ఎస్ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారు
- మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న ప్రకటనల్లో దక్షిణ తెలంగాణపై వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని, సీఎం సొంత నియోజకవర్గం కావడం వల్లే లగచర్లలో లొల్లి చేయిస్తున్నారని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్ అన్నారు. లగచర్ల భూనిర్వాసితులకు మల్లన్నసాగర్ నిర్వాసితుల కంటే అధికంగా పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. శుక్రవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. 'ఈ ప్రాంతంలో గతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు జరిగాయి. కానీ ఏనాడూ రాజ్యాంగపరమైన పదవుల్లో ఉన్న అధికారులపై దాడులు చేయలేదు. వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారు. బీఆర్ఎస్ ఏలుబడిలో మల్లన్న సాగర్‌లో భూనిర్వాసితులకు ఇచ్చిన పరిహారం కంటే అధికంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇస్తామంటున్నారు. అయినా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌ను బలహీన పరిచే కుట్రలకు పాల్పడుతున్నారు' అని అన్నారు. గత పాలకులు నిర్మాణం చేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నేటికీ ఎందుకు పరిహారం ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పట్ల ప్రజల ఆదర చూసి బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడిని ఎలా సమర్థించుకుంటారని ప్రశ్నించారు. కారం పొడి, రాళ్లతో దాడి చేయడం వెనుక బీఆర్ఎస్ కుట్ర లేదా అని ప్రశ్నించారు. ఫోన్ కాల్ డేటా విచారణ తర్వాత నిందితులు బయటకు వచ్చారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసి అభివృద్ధికి సహకరించాలని, లేదంటే ప్రజల ఛీ కొట్టక తప్పదని అన్నారు.

జనాభా ప్రకారం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ కమిషన్ చైర్మన్ కు మహమ్మద్ ఫయాజ్ వినతిపత్రం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జనాభా ప్రకారం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని మహమ్మద్ ఫయాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ మహమ్మద్ ఫయాజ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జనాభా ప్రకారం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ముల్ల, ముజవర్, సయ్యద్, పఠాన్, మొఘల్, అరబ్ లను బీసీ కేటగిరిలో చేర్చాలని కోరారు. అదే విధంగా వివిధ వృత్తిపనులు చేసుకునే ముస్లింలకు బీసీ వర్గాల్లో కులవృత్తులు చేసేవారికి ఇచ్చే సంక్షేమ ఫలాలు అందజేయాలని కోరారు. ముస్లింల చేసుకునే వారి వృత్తి పనుల ఆధారంగా ఇతురుల మాదిరిగా బీసీ రిజర్వేషన్ కల్పించాలని బీసీ కమిషన్ కు వచ్చిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఫకృద్దీన్ ఖురేషి, మొయిజ్, ముజాహిద్, మహ్మద్ మజహర్, మహ్మద్ అబ్రార్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | నవంబర్ 23. 2024 | www.navatelangana.com

ఎడ్యుకేషనల్ హబ్ కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- సీఎం డిప్యూటీ సీఎం లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు



నవతెలంగాణ వనపర్తి

విద్యాపర్తిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరీటల్లో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు ఆలోచిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషికి ఫలితం దక్కింది. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రెసిడెన్షియల్ హబ్ కు వనపర్తి నిలయంగా మారనుంది. వనపర్తి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తూ శుక్రవారం జీవో జారీ చేసింది. ఈ హబ్ నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయి ఎడ్యుకేషన్ అందించ వచ్చునని అద్భుతమైన అవకాశాలు ఉండి ఉన్నత విద్యను అభ్యసించ లేని విద్యార్థులందరికీ ఈ ఎడ్యుకేషనల్ హబ్ ద్వారా బంగారు భవిష్యత్తును ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో వనపర్తిలో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బురదజల్లేందుకే పనికట్టుకున్న బీఆర్ఎస్

- బోనస్ తో రైతుల ముఖంలో ఆనందాలు
- మార్కెట్ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం



అదికార కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే బీఆర్ఎస్ పని కట్టుకుని ప్రచారం చేస్తోందని మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రకటించినట్లుగానే రైతుల సన్న వడ్లకు 500 బోనస్ వేసి అండగానిలిచిందన్నారు.వరుస క్రమంలో రైతులకు బోనస్ పడితే మెచ్చు కోకుండా ప్రజల పేరు చెప్పి గులాబీ నాయకులు ఆనందాలు వెదజల్లుకోవడం విడ్డూరమన్నారు.కత్తి ఎవరిదో నెత్తి ఎవరిదో అన్నట్లుగా బిఆర్ఎస్ నాయకులు మరొకసారి తమ దాహన్ని తీర్చుకొనే దిశలో ప్రజల రూపంలో మరోసారి ముసుగు వేశ ధారణ చేయడం సిగ్గు చేటన్నారు. పథకాలను చెప్పినట్లుగానే తెలంగాణలో సిఎం రేవంత్ సమక్షంలో అమలు అవుతున్నాయని గుర్తు చేశారు.బోనస్ విడుదల పట్ల సిఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం సేవించిన వాహనదారునికి జైలు

- వెల్లడించిన ఎస్సై శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బత్తుల బాలరాజు తండ్రి మాసన్న ఈ నెల 17 వ తేదీన మద్యం సేవించి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో 400 రీడింగ్ దాటినట్లు స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.ఆ వ్యక్తిని వనపర్తి జిల్లా కేంద్రంలో కోర్టు జడ్జి జానకి ముందు కోర్టు కానిస్టేబుల్ రాములు శుక్రవారం హాజరు పరిచాంన్నారు. అన్ని వివరాలను పరిశీలించిన జడ్జి బత్తుల బాలరాజును మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ జైలుకు పంపినట్లు వెల్లడించారు.మద్యం సేవించి వాహనదారులు వాహనాలను నడపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఎస్సై శేఖర్ రెడ్డి సూచించారు.

టీబి పై ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

శనివారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సాతిల్ టీవీ అలర్ట్ ఇండియా నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ పీడియాట్రిక్ టీబి అండ్ టెక్నాలజీ ఎనేబుల్ యాక్టివ్ కేస్ ఫైండింగ్ ప్లానింగ్ కం ట్రైనింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు పిఓ సాయినాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానంగా ఏ సి ఎఫ్ శిబిరాలను మెరుగుపరచడానికి, టీవీ అనుమానత కేసులను ముందుగానే గుర్తించేలా చూడటానికి పరీక్షలు, రోగ నిర్ధారణ ప్రక్రియలను బలపేతం చేయడానికి వ్యూహాలపై దృష్టి పెట్టాలని వారన్నారు. కమ్యూనిటీ స్థాయి ఔట్రిచ్, సమర్థవంతమైన టీబి కేసులను గుర్తించడం నిర్వహణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపల్ పలమనాలజిస్ట్ పీడియాట్రిషన్ మైక్రోబయాలజిస్ట్ పాథాలజిస్టు,డీపీఓ డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ మారుతి నందన్,ఈపి సిబ్బంది లైన్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు ప్రాజెక్టు డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెబ్సిబా, స్పెషలిస్ట్ రాజేందర్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినోద్ తదితరులు ఉన్నారు.

సోమశిల ఎకో పార్క్ పరిసర ప్రాంతంలో పచ్చదనం - పరిశుభ్రత

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

ఈరోజు కొల్లాపూర్ రేంజ్ అటవీ ప్రాంతంలో సోమశిల ఎకో పార్క్ పరిసర ప్రాంతంలో పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమం అటవి శాఖ కొల్లాపూర్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఎకో పార్క్ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వస్తువులు, ఎపుగా పెరిగిన గడ్డి ని తొలగించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది ముజీబ్ గోరి, శివ కుమార్, నీలేష్, బయన్న, జయరాజ్, మల్లేష్ బీట్ అధికారులు లక్ష్మయ్య, వెంకటయ్య, నాగార్జున గౌడ్, లిఖిత, బేస్ క్యాంపు వాచర్లు తదితరులు పాల్గొన్నారు.



రైతుల ఖాతాలో 500 బోనస్ జమ

- అదనపు కలెక్టర్‌సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఖరీఫ్ పంట 2024- 25 వరి కొనుగోలుకు సంబంధించి వనపర్తి జిల్లాలో 403 కొనుగోలు కేంద్రాలకు గాను 260 సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,అందులో 201 సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని జిల్లా అదనపు కలెక్టర్‌సంచిత్ గంగ్వార్ రెవెన్యూ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 10089.000 ఎంటి ఎస్ సన్న వడ్లు కొనుగోలు చేశామని ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నాఒడ్లకు బోనస్ క్వింటాలకు 500 రూపాయలను ఇప్పటివరకు 54 రైతులకు 331.040 ఏంటి ఎస్, క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున సంబంధిత రైతుల ఖాతాలో 16 55 200 జమ చేయడం జరిగిందని మిగిలిన రైతుల ఖాతాలో త్వరలోనే జమ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ- వనపర్తి

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం వెల్టురులోని జ్యోతిభా పులే రెసిడెన్షియల్ పాఠశాల, కొత్తకోట మండలం అమడబాకుల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని కలక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు.



వెల్ఫేర్ బోర్డు కార్మికులకు నిరంతరం ఆన్‌లైన్‌లో సేవలు కొనసాగించాలి

- తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి భావన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కార్మికులకు నిరంతరము ఆన్లైన్ సేవలు కొనసాగించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వనపర్తి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశము అధ్యక్షులు గంధం మదన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ కు కార్మిక సంక్షేమ బోర్డు లో 2009 సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సంక్షేమ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వెల్ఫేర్ బోర్డు నుండి అక్రమంగా దారి మళ్లించిన ఒకవేళ కోట్ల రూపాయలు తిరిగి బోర్డులో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2024 సంవత్సరంలో 1100 పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు నష్టపరిహారులకు బోర్డు నుండి నిధులు అందక భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు అర్ధకాలికతో విలవిలాడుతున్నారు. పై సమస్యలపై అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన నిరసనలు తెలిపిన చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా కార్మిక అధికారులు ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయిన తెలంగాణకు రావలసిన వెల్ఫేర్ బోర్డు నిధులు వాటా 400 కోట్ల రూపాయలు బ్యాంకులో ములుగుతున్నాయని వెంటనే తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బోర్డులో కోట్ల రూపాయలు నిధులు ఉన్న కార్మిక సంక్షేమం కోసం ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆలోచించారు. బోర్డు నుండి ఖర్చు పెట్టే ప్రతి పైసా బోర్డు అడ్వైజర్ కమిటీ నిర్ణయం మేరకే ఖర్చు చేయాలి కార్మికుల కష్టార్జితంతో పోగైన సెస్ నిధులు లేబర్ అధికారులు ప్రభుత్వం కోట్ల రూపాయలను ఇష్టానుసారంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. హెల్త్ క్యాంపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం షెడ్లు నిర్మాణాలు కల్పించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన కార్మికునికి 5000 పెన్షన్ అమలు చేయాలని కోరారు. స్టీల్ సిమెంటు మొదలగు సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి కురుమన్న, కె వెంకటయ్య, జిల్లా నాయకులు చెన్నారం శ్రీను, నరేందర్, భాస్కర్ ,బాలరాజు, సి పుల్లయ్య ,జీ పాల పేరు జి బాబు, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదవాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవ తెలంగాణ- వనపర్తి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటికి అనుగుణంగా చదవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ సూచించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ లు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రతి శుక్రవారం స్ఫూర్తి పేరుతో కెరీర్ గైడెన్స్, పరీక్షల సన్నద్ధత పై తరగతులు నిర్వహించాలని జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వనపర్తి కస్తూర్బా బాలికల విద్యాలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రేరణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే ఒక నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటికి అనుగుణంగా చదవాలని సూచించారు. డాక్టర్ కావాలన్న, బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సంపాదించాలన్న ఎలాంటి కోర్సులు తీసుకోవాలి, వాటికి ఏ విధంగా సిద్ధం కావాలి అనేది విద్యార్థులకు వివరంగా వివరించారు. వైద్య రంగంలో ఎన్ని రకాల కోర్సులు ఉన్నాయి వాటినీ సాధించడానికి పోటీ పరీక్షలు ఏవిధంగా ఉంటాయో తెలియజేశారు. పదవ పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి భయం లేకుండా రాయాలని, ఇప్పటి నుంచే ఒక పద్ధతి ప్రకారం చదివితే సులువుగా మంచి మార్కులు సంపాదిస్తారని సూచించారు. జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాసులు, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామచంద్ర రావు సైతం వైద్య విద్య పై తమ విద్యా అనుభవాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ శుభలక్ష్మి, స్కూల్ అసిస్టెంట్ కిరణ్, పల్ల శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోయిన ఫోన్లను అప్పగింత



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం వివిధ సందర్భాలలో పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు ఆత్మకూర్ సిఐ శివకుమార్ ,ఎస్ఐ నరేందర్ మూడు ఫోన్లను అప్పగించారు.వీరు జి లక్ష్మి జూరాల, కే తిమ్మప్ప నేరుడ్లం, డి శంకర్ ఆత్మకూర్, మొదలుగు వారు ఫోన్లను పోగొట్టుకొని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వేంటనే స్పందించి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పరిశీలించి ఆ ఫోన్లను స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పజెప్పారు.

క్షయ నిర్మూలనకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

- డీఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు

నవతెలంగాణ-వనపర్తి

క్షయ వ్యాధి నిర్మూలనకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసులు వైద్య సిబ్బందికి సూచించారు. ఇంటిగ్రేటెడ్ పీడియాట్రిక్ టిబి ఏసీఎం ప్లానింగ్ కమ్ ట్రైనింగ్ సమావేశం శుక్రవారం జిల్లా డ్రగ్ స్టోర్లో నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖతో కలిసి సాత్తి, టీబీ అలర్ట్ ఇండియా నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ పీడియాట్రిక్ టీబీ అండ్ టెక్నాలజీ-ఎనేబుల్డ్ యాక్టివ్ కేస్ ఫైండింగ్ (ఏసీఎఫ్) ప్లానింగ్ కమ్ ట్రైనింగ్ కు డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సాయినాథ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబి ప్రధానంగా ఎసిఎఫ్ శిబిరాలను మెరుగుపరచడానికి, టిబి అనుమానిత కేసులను ముందుగానే గుర్తించేలా చూడటానికి పరీక్ష, రోగ నిర్ధారణ ప్రక్రియలను బలోపేతం చేయడానికి వ్యూహాలపై దృష్టి పెట్టాలన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, పల్మనాలజిస్ట్, పీడియాట్రిషియన్, మైక్రోబయాలజిస్ట్, పాథాలజిస్ట్, ఎన్సిడి పి ఓ, డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ మారుతి నందన్, ఎన్టిఇపి సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు, టీబీ అలెర్ట్ టీం ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలసుబ్ర మన్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెబ్సిభ, స్టేట్ స్పెషలిస్ట్ రాజేందర్, వనపర్తి జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినోద్, ఆశ నోడల్ వ్యక్తులతో సహా కీలక వాటాదారులు చర్చలలో చురుకుగా పాల్గొన్నారని వారు తెలిపారు. ఈ సెషన్ బహుళ-విభాగాల సహకారం, కమ్యూనిటీ-స్థాయి ఔట్రీచ్, సమర్థవంతమైన టిబి కేసులను గుర్తించడం, నిర్వహణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడాన్ని నొక్కి చెప్పారు. జిల్లాలో క్షయ నిర్మూలనను ముందుకు తీసుకెళ్లడానికి వారి విలువైన సహకారం, నిబద్ధతతో కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



నిందితుడికి జైలు.. జరిమానా

నవతెలంగాణ- ఆత్మకూర్



అమరచింత కు చెందిన బోయ రాధమ్మ తన భర్త కృష్ణమూర్తి సంసారం విషయంలో శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని 2017 సంవత్సరంలో క్రైమ్ నెంబర్ 16/2017 మరియు 498.- మరియు 494 ఐపిసి డిపి యాక్ట్1961 లలో అమర చింత పోలీస్ స్టేషన్ నందు అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ శ్రీ జమీరుద్దీన్ హెడ్ కాని స్టేబుల్ కేసు నమోదు చేసి విచా రించారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ రెడ్డి ఆత్మకూరు కోర్టు నందు నిందితులపై చార్జ్ సీటు దాఖలు చేయగా జడ్జిగారు వాదనలు జరిపి శుక్ర వారం ఆత్మకూర్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ జానకి నిందితుడైన మార్క కృష్ణ మూర్తికి 3 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష , 2వేల రూపాయల జరిమానా విధించారు.అదేవిధంగా సీడీవో: బాలరాజు ప్రస్తుత అమరాచింత సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ లను అభినందించారు. కావున అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి న్యాయం పొందగలరని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని పెద్ద కారు పాముల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో మండల తహసీల్దార్ శుక్రవారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వేకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రజలు కూడా సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ప్రజలకు సూచించారు. అధికారులు సర్వేలో ఇలాంటి తప్పులు జరగకుండా అధికారులు ఇంటి యజమాని అడిగి పూర్తి వివరాలు అడిగి తెలుసుకొని పారాలను నింపాలనిఆయన సూచించారు. సర్వే ను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

వరి కోయాలపై సూపర్ పాస్పేట్ చల్లి దుక్కి దున్నాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ కుమార్



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

వరి కోత కోసిన తర్వాత మిగిలిన వరికోయాలపై సూపర్ ఫాస్ఫేట్ చల్లి దుక్కి దున్నాలని వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ కుమార్ రైతులకు సూచి ంచారు. శుక్రవారం మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ కుమార్ వరి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. అందులో భాగంగా ప్రస్తుతం వరి పంట కోత అయిన తర్వాత వరి రైతులు కొయ్యలను కాల్చవద్దని రైతులకు చెప్పడం తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వలన నేలల్లో ఉండే సేంద్రీయ కర్బనం మరియు పంట పెరుగుదలకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు నశించటంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందన్నారు.ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 10-15 కిలోల యూరియా వరి కొయ్యల అవశేషాలపై చల్లాలి అని 20-30 రోజులలో కొయ్యల అవశేషాలు పూర్తిగా కూలిపో తాయని ఆయన రైతులకు తెలిపారు.

గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు కీలకం..

- సీఐ నాగార్జున

నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు.. భద్రత పరుష్టంగా ఉండేందుకు సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా పనిచేస్తాయని కల్వకుర్తి సీఐ నాగార్జున అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మరాసిపల్లి గ్రామంలో గ్రామస్తుల సహాయంతో ఏర్పాటుచేసిన నాలుగు సీసీ కెమెరాలను సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సిఐ అన్నారు. నేర నియంత్రణలో మరియు గ్రామ భద్రత దృష్ట్యా ఇట్టి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడనతాయని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజలు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటులో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై వీరబాబు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-వంగూరు



మండలంలోని ఉమాపూర్ గ్రామానికి మూడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అంకురి బాలస్వామి తెలిపారు. ఆర్కపల్లి పెద్ద మాశయ్య 26 వెలు తాండోజు ఈశ్వరమ్మ 24వెలు మరియు కళ్యాణ లక్ష్మి అంకురి ఎల్లమ్మకు 1లక్ష 116, ఆర్కపల్లి కృష్ణవేణి 1 లక్ష 116 రూ చెక్కులను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు తంగేళ్ల భగవంతు మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కందనూలు

విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించి విద్యను అభ్యసిస్తున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలోని తెలకపల్లి మండల కేంద్రంలోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. మల్టీపర్పస్ అగ్రికల్చర్ ఆపరేషన్ రంగంలో విద్యార్థులు రోహిత్, తేజ సాయి, సాత్విక్‌లు ప్రతిభను చాటడం హర్షనీయమని, మరింత ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులు నరేందర్, కిరణ్ కుమార్‌లను ఆయన అభినందించారు. సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ కార్తీక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డీఈవోగా ఏ.రమేష్ కుమార్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న రమేష్ కుమార్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవోగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. రమేష్ కుమార్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవోగా పదవీబాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవోగా ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్ యం.గోవిందరాజులును నారాయణపేట, డీఈవోగా బదిలీ చేస్తూ గద్వాల జిల్లాకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు ఫిబ్రవరి 6వ తేదీ 2019 నాటి నుంచి సుదీర్ఘంగా జిల్లాలో సేవలందించారు. సుదీర్ఘంగా పనిచేసే జిల్లా విద్యా భివృద్ధికి కృషిచేసిన డీఈఓ గోవిందరాజులు పలువురు ప్రధానోపాధ్యాయులు కలిసి అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించాలి : టీపీటీఎఫ్



నవతెలంగాణ-కోడేరు

కుల గణనలో ఉపాధ్యాయుల పై విపరీత పని భారాన్ని మోపి సకాలంలో పూర్తి కావడం లేదని ఉదయం, సాయంకాలాల్లో కూడా పని చేయాలనీ ఒత్తిడి చేయడం తగదని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.హెచ్.వెంకట్ అన్నారు. టీపీటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా మండ లంలోని రాజాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పెరిగిన ధరలకనుగుణం గా ఉద్యోగుల పీఆర్సీ నివేదిక ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరారు. పెడింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపా ధ్యాయులు ఆంజనేయులు, ప్రభాకర్, చంద్రకళ, మల్లికార్జున్ రెడ్డి, శివ, మహేష్ , శ్రీశైలం, గట్టయ్య, శ్రీలత, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-వెల్దండ

ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాడ ల్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శనివారం ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మ దినం పురస్కరించుకొని వెల్దండ బీఆర్ఎస్ నాయకులు పోలే అశోక్, దొబ్బల భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రపంచంలో జరుగుతున్న శాంతి సాంకేతిక విప్లవం, అది ప్రజల జీవితాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది. 2050 నాటికి మీరు ఎలా జీవిస్తారనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆర్ఎస్ .ప్రవీణ్ కుమార్ జన్మదిన సంద ర్భంగా కల్వకుర్తిలోని లయన్స్ క్లబ్ భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రవీణ్ కుమార్ అభిమానులు, నాయకులు రక్తదాన శిబిరాన్ని విజ యవంతం చేయాలని కోరారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యా యులు స్వాతి, పీఈటీ రవీందర్, ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్లాపూర్ రిజర్వాయర్‌లో.. చేపలు విడిచిన మత్స్యకారులు



నవతెలంగాణ-కొల్లాపూర్

పాలమూరు-రంగారెడ్డి నార్లాపూర్ రిజర్వాయర్‌లో టీఎంసీ పైన నీళ్లు ఉండడంతో కొల్లాపూర్, కుడికిల్ల, మొలచింతలపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కొల్లాపూర్ అధ్యక్షులు ఊరి సుధాకర్ సీనియర్ జిల్లా మాజీ డైరెక్టర్ నక్క బిచ్చన్న, తెనుగొల్ల బెస్త సాంప్రదాయ మత్స్యకారులు మాట్లాడుతూ కొల్లాపూర్, మొలచింతలపల, కుడికిల్ల ముక్కుడి గుండం, చుక్కాయిపల్లి వరిదేల సంప్రదాయంగా వస్తున్న మా వృత్తి ద్వారా జీవనోపాధి పొందేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హక్కులు కల్పించిందని, పెద్ద రిజర్వాయర్ కావడంతో ఇంకా నీటిని ఎత్తిపోసి ప్రభుత్వం ద్వారా ఉచిత చేప పిల్లలు లక్షల్లో వదిలిపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారుల చేపలు పెరిగి పెద్దయ్యాక చేపల షికారి చేస్తూ జీవనోపాధి పొందుతామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పిట్టల సుధాకర్, కుడికిల అధ్యక్షుడు చెన్నయ్య, బి.రాజు, వెంకటయ్య, నాగరాజు, బాలకృష్ణ, అంజి, సూరి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో బోయ శేషమ్మ అనే మహిళ అనారోగ్యంతో మరణించింది. ఇట్టి విషయం తెలిసిన గ్రామ బీఆర్ఎస్ యువ నాయకుడు కట్ట వంశీ గౌడ్ మృతురాలు ఇంటికి వెళ్లి బొయ్య శేషమ్మ పార్థివ దేహానికి నివాళ్ళు అరిపించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మృతురాలి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ బీఆర్ఎస్ నాయకులు పుల్లయ్య తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పునుంతల

వరి కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు. ఉప్పునుంతల మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో (ఐకేపీ) మండల సమైక్య గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నేతలతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర, బోనస్‌లను పొందాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సైదులు, ఏవో రమేష్, ఎంపీడీఓ మోహన్ లాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, డైరెక్టర్ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహా రెడ్డి, మాజీ సర్పంచ్ ఇంద్రా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మహిళ సంఘము సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వాలి

- ఐద్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న నిర్ణయాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఐద్వ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇచ్చిందని కానీ అవి అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. మహిళలు ఏకమై తిరగబడితే ప్రభుత్వాలు గాల్లో కొట్టుకుపోతాయని అన్నారు. ప్రజలు తిరగబడక ముందే వాగ్దానాలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దగ్గర ప్రభుత్వ అధికారులు గాలికొదిలేసారని ఏ ఒక్కరూ ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరును మద్యమే మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుందని ఎక్కడ చూసినా గల్లి గల్లికి బెల్ట్ షాపులు వెలిశాయని మద్యం ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మద్యం విచ్చలవిడి తన వలన నేరాలు పెరిగిపోతున్నాయని మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు కారణం మద్యమేనని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మహిళల సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వము నేటికి రేషన్ కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా లేదని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలనే డిమాండ్ చేశారు. మహిళల పౌష్టిక ఆహారం అందాలంటే ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం కావాలన్నారు. పెరుగుతున్న ధరల వలన తినలేని కొనలేని స్థితి ఏర్పడిందని ప్రతి వస్తువుల ధరలు నియంత్రణ లేదని ప్రభుత్వం ఉందా లేదా అనే విధంగా ప్రజలు భావిస్తున్నారని తీవ్రమైన వ్యతిరేకత రాకముందే సక్రమంగా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పద్మ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి వెంకటమ్మ జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వరమ్మ చెన్నమ్మ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులను క్రమబద్ధీకరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు
- ఇంటి నెంబర్లు కేటాయించాలి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న ఇళ్ల లబ్ధిదారులను క్రమబద్ధీకరించాలని, వారికి ఇంటి నెంబర్ కేటాయించాలని బీసీ కాలనీ ఇళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బీసీ కాలనీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో ఎర్రజెండాలు పట్టి ఇళ్లస్థలాల పోరాటం నిర్వహిస్తే ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు 110 గజాల చొప్పున కేటాయించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు చాలామంది ఇల్లు కట్టుకొని నివాసం ఉంటూ తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా అనేక సందర్భాలలో కాలనీలలో ఉంటున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని రోడ్లు మంచి నీటి సౌకర్యం పాఠశాల ప్రైమరీ హెల్త్ సెంటర్ దేవాలయం అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. చెత్త బండి కూడా తమ కాలనీకి రావడం లేదని ఎన్నో సందర్భాలలో అధికారులకు వినతిపత్రం ఇచ్చిన సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. సమస్యల సుడిగుండాల్లో నరకయాతన పడుతూ రోడ్లు సరిగా ఉన్నా లేకపోయినా అనేక కష్టాలు అనుభవిస్తూ గత 25సంవత్సరాలుగా అదే కాలనీలో ఉంటూ లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసుకుంటే ఇప్పుడు మాత్రం రెవెన్యూ అధికారులు ఈ భూమి అమ్మడానికి కొనడానికి వీలులేదని అట్టి వాటిని స్వాధీనం చేసుకుంటామని అధికారులు చెప్పి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. రోజుకులు వారి చేసుకుని ఎన్నో కష్టాలతో నిర్మించుకున్న ఇండ్లను నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివాసముంటున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని వాటికి ఇంటి నెంబర్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు. ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, సీఐటీయూ జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ అంబేద్కర్ కో-కన్వీనర్ రమేష్, రాము, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు, కాలనీవాసులు వెంకటయ్య, కృష్ణయ్య, బాలయ్య భరత్, హేమలత, ఈశ్వరమ్మ, భవాని, లక్ష్మయ్య మురళి, జ్యోతి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

- చైర్ పర్సన్‌గా వావిలాల మనీలా



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలకవర్గం నియమిస్తూ శుభసాయ శాఖ అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన సంజీవ్ యాదవ్ సతీమణి మనీలా నియమించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పండిత్ రావును నియమించారు. ఆయనతోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్‌గా మెరుగు నారాయణ, పాలెపు కొండల్, పాలవత్ బీమ్లా, పసుల రమాకాంత్ రెడ్డి, కృష్ణయ్య, రాజశేఖర్, షేక్ ముస్తఫా, కానుగుల యాదయ్య, సయ్యద్ హస్నాదిన్, గోలి రామకృష్ణారెడ్డి, దాచేపల్లి శ్రీనివాసులు, గోపిరెడ్డి రామిరెడ్డితో పాటు పలువురు సింగల్ విండో చైర్మన్‌లను డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో ఉన్నటువంటి వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ అర్హులైన లబ్ధిదారులు శనివారం మధ్యాహ్నం 3గంటలకు బిజినపల్లి రైతు వేదిక దగ్గర పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కూడా ఉంటుందని కావున అర్హులైన లబ్ధిదారులందరూ హాజరుకావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు కోరారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. కావున మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరు కావాలని తెలిపారు.

4 లక్షల విలువగల మద్యం పారబోత



నవతెలంగాణ-తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో శుక్రవారం 4 లక్షల విలువగల మద్యాన్ని పరబోశారు. ఓ కంపెనీకి చెందిన మద్యాన్ని నాలుగు సంవత్సరాలుగా డిపోలో భద్రపరిచారు. సదర్ కంపెనీ యాజమాన్యం మద్యాన్ని అమ్ముకో లేక పోయింది. కంపెనీ విజ్ఞప్తి మేరకు ఎక్సైజ్ సీఐ విప్లవరెడ్డి ఆధ్వర్యంలో ఐదు వందల 52 కాటన్లను పారబోశారు. దాదాపు వాటి విలువ 4 లక్షలు ఉంటుందని డిపో వర్గాలు తెలిపాయి. ఆయన వెంట డిపో మేనేజర్ అబ్దుల్ వాసే ఎక్సైజ్ ఎస్సైలు బాలేశ్వరి, కార్తీక్ రెడ్డి సూపర్వైజర్ శివకుమార్ ఎక్సైజ్ కానిస్టేబుల్ రమేష్ రెడ్డి ప్రశాంతి ఉన్నారు.

జిల్లాలో ప్రత్యేక ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్

ఓటు నమోదుకు ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 880 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. **ee voters.eci.gov.in** ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18ఏళ్ల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫారం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబర్ 24 నాటికి పరిష్కరిస్తారన్నారు. 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కొనసాగను న్న ప్రత్యేక నమోదు ఓటర్ కార్యక్రమాన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందించి ఓటర్ నమోదును విరివిగా చేపట్టాలని కలెక్టర్ కోరారు.

నాసిరకం, చేప పిల్లలను పంపిణీ

- చేప పిల్లలను వాపసు పంపిన వైనం
- మత్స్యశాఖ అధికారుల, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : మత్స్యకారులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కార్పాముల, సాతాపూర్, పెద్దకొత్తపల్లి గ్రామాలలోని చెరువులలో చేపల పెంపకం కోసం ప్రభుత్వం చేపల వదిలే కార్యక్రమం ఉన్నది. కానీ అధికారులు పెద్దకొత్తపల్లి, సాతాపూర్, పెద్దకర్పాముల మత్స్యకార సొసైటీలకు ఉదయం 10గంటల నుంచి పంపిణీ చేయాల్సిన చేప పిల్లలు సాయంత్రం 7గంటల ప్రాంతంలో తెచ్చి చేప పిల్లలను చెరువులో విడవడానికి నాసిరకం, అతిచిన్న సైజు చేపపిల్లలను అధికారులు పంపిణీ చేయడానికి ప్రయత్నించగా ఆయా గ్రామాల మత్స్యకారులతో పాటు మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గడ్డి కోపుల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి సంగన మోని గట్టు ఆంజనేయులు, ఎఫ్‌సీఎస్ సాతాపూర్ కోళ్ల సత్యనారాయణ, పెద్దకొత్తపల్లి ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు పి.రామస్వామిలు అడ్డుకొని వాపస్(రిజెక్ట్) చేసినట్లు తెలిపారు. నవతెలంగాణ పేపర్‌లో నాసిరకం చేప పిల్లలు, చిన్న చేప పిల్లల పంపిణీ జరుగుతుందని పలుమార్లు శీర్షికలు పంపినా, వాటిని చూసి మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించినా, నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్య శాఖ అధికారిని రజినిని కానీ అధికారులకు వారి తీరు మారడం లేదని, వారికి చీమకుట్టినట్లు లేకుండా ప్రవర్తిస్తూ కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై డబ్బులు దండుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, తీరుమారిని అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టి న్యాయం చేయాలని, వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మత్స్యశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి..



నాసిరకం, చిన్న చేప పిల్లలను పంపిణీ చేస్తూ మత్స్యకారులను మోసం చేస్తున్న మత్స్యశాఖ అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.మంత్రి జూపల్లి హెచ్చరించినా తీరు మారని అధికారులను సస్పెండ్ చేయాలి.

– గడ్డికోపుల ఎల్లయ్య, మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు.

శివుని గుట్టపై 24న హోమం, వ్రతాలు



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రం సమీపంలోని శివుని గుట్టపై ఈనెల 24న హోమం వ్రతాలు నిర్వహించనున్నట్లు మండల కేంద్రానికి చెందిన మసిగుండ్ల వెంకటేష్ శుక్రవారం తెలిపారు. దాతల సహకారంతో గుట్ట పైకి దారి ఏర్పాటు చేసినట్లు వెంకటేష్ చేరుకున్నారు. పురాతన ఆలయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గుట్టపై గల శ్రీ పాండురంగ స్వామి దేవాలయం వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి దేవాలయం మరమ్మతు పనులు చేపట్టారు. శివాలయం వద్ద టైల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, సీసీ వేయించారు. ఆదివారం నిర్వహించే హోమ పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పేదల ఆపద్బాంధవుడు తలసాని అనిల్ రెడ్డి

- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందించి ఎంతోమంది పేద ప్రజలకు ఆపద్బాంధవుడిగా తలసాని అనిల్ రెడ్డి నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శుక్రవారం ఊర్కొండ మండలంలోని బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన చల్లమల్ల రాములమ్మ(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపం తెలిపి తక్షన సహాయం కింద రూ.5వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోక్తాల చంద్రశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు తాడేం ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, భూపతి రెడ్డి, మల్లేష్ గౌడ్, పాండు గౌడ్, శివలింగం గౌడ్, కృష్ణయ్య గౌడ్, లక్ష్మయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, దశరథం గౌడ్, పాపయ్య గౌడ్, కురుమూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తీరు మారలే.. పల్లె దావఖానకు జ్వరం

- నోటి మాటలే సెలవులు.. వైద్య శాఖలో ఇదే తీరు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం

నవతెలంగాణ-ఉప్పునుంతల

పల్లెల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన పల్లె దావఖానలు వైద్య సిబ్బంది నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నట్లు తీరుగా శుక్రవారం దర్శనమిస్తున్నాయి. మండలం పరిధిలోని వెల్టూర్ గ్రామంలో పల్లె దావఖాన సిబ్బంది తీరు నాటికి.. నేటికి ఏమాత్రం చలనం లేకుండా సమయ పాలన పాటించకుండా వచ్చామా వెళ్ళామా అన్నట్లుగా విధులలో కొనసాగుతున్నారు. ప్రజలకు రోగులకు మాత్రాలు ఇచ్చేవారు కూడా లేని దుస్థితి నెలకొంది. నాలుగు నెలల కింద నవతెలంగాణ పత్రికలో తెరుచుకొని పల్లె దావఖాన అని కథనం ప్రచురించిన నాటికి నేటికి పై అధికారులు పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో లేనందున పల్లె దావఖాన సిబ్బంది నిర్లక్ష్యం వీడటం లేదని విమర్శలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లె దావఖానలో రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. మండల వైద్య అధికారిని చరవాణిలో



వివరణ కోరగా ఎంఎల్‌హెచ్‌పీ నన్ను రిక్వెస్ట్‌గా అడిగి పరీక్ష రాయటానికి వెళ్ళింది. ఏఎస్ఎం, ఆశ వర్కర్లు అందుబాటులో ఉండాలి. ఇప్పటి నుంచి సమయ పాలన పాటించేలా చూస్తానని తెలిపారు.



వామపక్ష పార్టీల జిల్లా సదస్సు

నవ తెలంగాణ - నారాయణపేట

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విభజన, విద్వేషపు రాజకీయాల వల్ల భారతదేశానికే ప్రమాదం వాటిల్లు తోందని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎల్ పద్మ విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాలు లో సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ఆమె ముఖ్య వక్తగ హాజరై ప్రసంగించారు. తాను నమ్మిందే ఇతరులు నమ్మాలని ,తాను ఆచరించింది ఇతరులు బలవంతంగా ఆచరించాలని కోరుకుంటున్నా బీజేపీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ఈ దేశానికే ప్రమాదం అని ఆందోళన వ్యక్తం చేశారు. మత ప్రాతి పదికతో దేశ ప్రజలను విభజిస్తూ ఇతర మతస్తుల పై విద్వేషం తో రగిలి పోవడం, అసహనంతో ఊగి పోవడం వంటి విషపూరిత విధానాలతో దేశాన్ని అధోగతి పాలు చేస్తుందని అన్నారు. ఇలాంటి దుష్ప్రభావనాలపై దేశ ప్రజలు అప్రమతంగా ఉండాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము మాట్లాడుతూ భరతమాతకు జై అంటూనే మరో వైపు రైల్వే, బొగ్గు , విద్యుత్తు, విమానయానం, తదితర దేశ సంపదనంతా కారు చౌకగా బడా పారిశ్రామిక వేత్తలకు అప్ప జెప్పు తూన్నారు .ఆదాని, అంబానీ తదితరుల ఆస్తులు పెంచు తున్నారని విమర్శించారు. కూడు,గుడ్డ నీడ వంటి కనీస వసతులు కరువైన దేశ ప్రజలు పౌష్టిక ఆహార లేమితో టిబి రోగాలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద పెరుగుతున్న అది సంపన్నుల వశమే అవుతున్నదని అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కూడా అమలు కావట్లేదని విమర్శి ంచారు. ఈ సదస్సుకు సిపిఐ (ఎమ్ఎల్) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. కాశీనాథ్ , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రామ్ లు అధ్యక్షత వహించగ సీపీఐ(ఎం) సీపీఐ మాస్ లైన్ జిల్లా నేతలు సలీం , గోపాల్ అంజి లయ్యా గౌడ్ తదితరులు మాట్లాడారు.ఈ సదస్సులో పార్టీల నేతలు జోషి, అశోక్, నరహరి, హన్మంతు ,మహ్మద్ అలీ, షేర్, పవన్, నర్సింహ, కిరణ్, రాము, వెంకట్రాములు, హాజీలతో పాటు 70 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాధాన్యత కలిగిన రంగాలకు .. అధికంగా రుణాలు మంజూరు చేయాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ, ఎంఎస్ఎంఈ రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన డీసీసీ సమావేశానికి చైర్మన్‌గా కలెక్టర్, కో కన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ వ్యవహరించారు. ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసానిక 1359.11 కోట్లతో త్రైమాసిక వృద్ధి ఇది వార్షిక ప్రణాళికలో 41.59 శాతం , ఎస్.ఎం.ఈ సెగ్మెంట్ సంబంధించి రూ. 96.66 కోట్లతో 38 .41 శాతం ప్రగతి , ప్రాదాన్యత రంగానికి రూ.1211.01 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్డిఎం విజయ్ కుమార్ వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాల న్నారు. ఋణ మాఫీ పొందిన రైతులకు ఈ నెలాఖరిలోగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు ఋణ మాఫీ లబ్ది చేకూర్చే విధంగా బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్.బీ.ఐ నుంచి బీ. పల్లవి, నాబార్డు అధికారి షణ్ముఖ చారి, ఎస్.బీ.ఐ.ఏజీఎం అనిల్ కుమార్, జిల్లా లోని అన్ని బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొని వివిధ సమస్య లపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ మొగులప్ప మాట్లాడుతూ మహిళా శక్తి పథకం కింద క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ఎనర్జీ వంటి పథకాలను ప్రోత్స హిస్తున్నామని వారికి బ్యాంకర్లు సహకారం అందించాలని కోరారు. జీఎండీఐసీ మహేష్ మాట్లాడుతూ పీ.ఎం. విశ్వకర్మ కింద ట్రైనింగ్ తీసుకున్న లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు మం జూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

నవ తెలంగాణ - మరికల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన డాటా ఎంట్రీని ట్రైనీ కలెక్టర్ శుక్రవారం మరికల్ ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలించారు. ఎంపీ డీవో కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, మీసేవ, సీఎ స్సి, ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకులు, పలు ప్రభుత్వ కార్యాల సిబ్బంది ఆపరేటర్ ద్వారా డేటా ఎంట్రీని, ట్రైనింగ్ కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, ఎంపీఓ పావని, తహసీల్దార్ జమీల్, ఆర్ఐ సురేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ సోమయ్య, రెవెన్యూ కంప్యూటర్ ఆపరేటర్లు, పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ 43వ జూనియర్ జాతీయ ఖో ఖో శిక్షణ శిబిరం చివరి రోజు కావడంతో క్రీడా కారులను ప్రోత్సహించేందుకు మక్తల్ నియో జకవర్గ శాసన సభ్యులు డా. వాకిటి శ్రీహరి క్రీడాకారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వారి నిత్య జీవితంలో జరిగిన క్రీడా విషయాలను విద్యార్థులకు వివరించారు. అందరు మంచిగా క్రీడల్లో రాణించాలని అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఖో ఖో పోటీలలో మొదటి స్థానంలో రావడానికి కష్టపడి రాణించాలన్నారు. అనంతరం కొచ్ లను శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాలకు కావాల్సిన మూత్రశాలలను త్వరలోనే బాగు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మండల ముఖ్య నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వరికి రూ.500/- బోనస్ చెల్లించాలి

• ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు

నవతెలంగాణ - మక్తల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు వరికి రూ.500ల బోనస్ చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా అధ్యక్షులు భగవంతు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో మక్తల్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో రూ. 63.53 కోట్ల లో వరి సాగు చేస్తున్నారన్నారు. వరి పండించిన రైతులకు పంట పెట్టుబడి కింద 30వేలు ఖర్చు అవుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించినట్లు వరికి బోనస్ రూ.500లు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్ , ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి , జిల్లా నాయకులు వెంకటేష్ ,పంచదేవ్ పహాడ్ రాజు , పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం అభంగపూర్ గ్రామంలో శుక్రవారం ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఏబీ స్విచ్ ఆఫ్ చేయడానికి వెళ్లిన వ్యక్తి మేకం భీమప్ప తండ్రి లక్ష్మప్ప(30) మరణించారు. మృతునికి భార్య సత్యమ్మ,(25) కొడుకు లక్ష్మీకాంత్ (6) కూతురు నాగేశ్వరి (5) ఉన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలపై .. కళాకారుల ప్రదర్శన



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్న తరుణంలో, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవాలపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం నారా యణపేట మండలంలోని జలాల్ పూర్ ,చిన్న జట్రం, తదితర గ్రామాలలో సారథి కళాకారులు ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాలతో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రషీద్ సారథ్యంలో నారాయణపేట సారథి కళాకారులు రవిశంకర్ నేతృత్వంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, యువ వికాసం తదితర పథకాల గురించి ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, సారథి కళాకారులు రవిశంకర్ ,కిరణ్, నరసింహ ,బాలయ్య ,లక్ష్మి, అరుణ ,సుగుణ ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట /ధన్వాడ

పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన అల్పాహారం, భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్దగల కస్తూర్బా పాఠశాల, బాలికల గురుకుల పాఠశాల తో పాటు సింగారం మలుపు దారిలోని దామరగిద్ద బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠ శాలలో వసతి గృహాలకు సరఫరా చేసే బియ్యాన్ని పరిశీ లించి, బాగా లేకపోతే తిరిగి పంపించాలని సూచించారు. అల్పాహారం మధ్యాహ్న, రాత్రి భోజనానికి తీసుకువచ్చే గుడ్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకుల నాణ్య తను ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాతే వాటిని వంటకు వినియోగించాలని తెలిపారు. వసతి గృహాలలో మెస్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, కేర్ టేకర్లు అల్పాహారం, భోజనాన్ని ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. ఇకపై ప్రతి పాఠశాల, వసతి గృహాలలో అల్పాహారం, భోజనం, పాలు, పండ్లను పరిశీలి ంచేందుకు అక్కడి స్టాఫ్ ను నియమించి, పూర్తి బాధ్య తను వారికి అప్ప గించాలన్నారు. ఇప్పటినుంచి ఉపాధ్యాయుల పేర్లతో కూడిన డ్యూటీ చార్ట్ ను తయా రుచేసి, మోను బోర్డు మాదిరిగా పాఠశాలలు, వసతిగృహాలలో డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజుకారోజు పర్యవేక్షించాలన్నారు. వంట ఏజెన్సీ నిర్వాహ కులు సైతం పరిశుభ్రతను పాటించాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ కొద్దిగా అన్నం తిని నాణ్యతను స్వయ ంగా పరిశీలించారు. గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదని అక్కడి ఇంచార్జ్ ప్రిన్సి పాల్ ను ప్రశ్నించారు. ఎమ్మెల్యే నిధులతో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ కలెక్టర్‌కు తెలిపారు. మెస్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులతో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సింగారం వద్ద గల బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ కూడా డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజు ఏ ఏ టీచర్ అల్పా హారం, భోజనాన్ని పరిశీలిస్తారని విషయాన్ని తెలుపుతూ డ్యూటీ చార్ట్ ను పెట్టి, రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఉదయం వచ్చే పాల నుంచి మొదలుకొని రాత్రి భోజనం వరకు ఎవరెవరు భోజనాన్ని పరిశీలి స్తున్నారనే విషయాన్ని ముందుగానే తెలపాలని చెప్పారు. మాగనూర్ లాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రతి ఒక్క రూ ప్రత్యేక శ్రద్ధ తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశి ంచా రు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ పద్మ నళిని, వసతి గృహాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు..

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కేజీబీవీ పాఠశాలలను అడిషనల్ కలెక్టర్ బెన్ షాలం, ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల, మండల ప్రత్యేక అధికారులు వేర్వేరు బృందాలుగా తనిఖీ లు చేపట్టారు. శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ ధన్వాడ మండలం కొండాపూర్ TTWREI సొసైటీ (తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్) పాఠశాల,కళాశాలను సందర్శించి రాత్రి భోజన నాణ్యతను పరిశీలించారు. అక్కడి విద్యార్థులతో అల్పాహారం మధ్యాహ్న, రాత్రి భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఆ పాఠశాల ఆవరణను చూసిన పరి శుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజూ ఉపాద్యాయులు రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అల్పా హారం, భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడి విద్యార్థుల తో భోజన నాణ్యత గురించి అడిగారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్య మైన ఆహారాన్ని అందించాలని వార్డెన్ల ను ఆదేశించారు. అలాగే జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెంషాలం శుక్రవారం రాత్రి మక్తల్ లోని బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి రాత్రి విద్యార్థులకు వడ్డించెందుకు సిద్ధంగా ఉంచిన భో జనాన్ని పరిశీలించారు. రోజూ నాణ్యత కూడిన భోజనాన్ని అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల కూడా దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠ శాలను సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారంలో నాణ్యత లోపించకూడదని, భోజనాన్ని ఉపాధ్యాయులు తిని చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు.







ప్రజాసేవకు అంకితం కావాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేయా లని, పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అంది ంచాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. నారా యణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన ట్రైనీ కానిస్టేబుల్ లను కలిసి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా నుంచి పోలీస్ శాఖకు ఎంపికైన 78 మందిలో 34 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 13 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు , 26 మంది సాయుధ దళ కానిస్టేబుళ్లు, 5 మంది సాయుధ దళ మహిళా కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని శుక్రవారం జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. అందరు నారా యణపేట జిల్లాకు చెందిన వారు ఉండటం వల్ల జిల్లా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని, మీరంతా సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణపూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు. ఇక నుంచి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరూ అన్ని రకాల డ్యూటీలు చేయవలసి ఉంటుందన్నారు. స్టేషన్లలో తమకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పోలీస్ శాఖలు ఒకరు తప్పు చేస్తే అది అందరికీ వర్తిస్తుందని కావున చాలాజాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచి ంచారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారని అన్నారు.పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యో గమని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్న ప్పుడే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. పోలీసుశాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ త మకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వ హి స్తూ అధికారుల, ప్రజల మన్ననలు పొందాలని ట్రైనీ కాని స్టేబుల్స్‌కు సూచించారు.పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్బి సీఐ రామ్ లాల్, ఆఫీస్ సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్.ఎస్.ఐ లు శివశంకర్, రాములు, శిక్షణ పొందిన కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలపై.. సమీక్ష సమావేశం

నవతెలంగాణ - నారాయణపేట

ఈ-పాస్-వెబ్సైట్ లో దరఖాస్తులు అప్లోడ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం ఈ నెల 25.11.2024 సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రం లోని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో సమీక్ష సమావేశం ఉం టుందని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 2024-25సం.గాను జిల్లాలోని వివిధ కళాశాలలో విద్య నభ్య సిస్తున్న వారికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేత నాల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు.. మొదటి దశలో డెమో గ్రాఫిక్ మ్యాపింగ్, రెండో దశలో బయోమెట్రిక్ అదెంటి కేషన్ ఉంటుంది. మూడో దశలో దరఖాస్తు పూర్తి చే యాలి. డి-స్కాలర్స్ కాలేజీ అనుబంధ హాస్టళ్ళ విద్యార్థులు సైతం ఇదే తరహాలో పూర్తి చేయాల్సి ఉంటుంది. డెమో గ్రాఫిక్ అథెంటి కేషన్, కోసం విద్యార్థి ఆధార్ లోని పేరు, పదోతరగతి ధృవీకరణ పత్రం లో పేరు సరిపోవాలి. టెన్త్ క్లాస్ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ, ఉత్తీర్ణత సాధించిన ఏడాది, రెగ్యులర్, ప్రైవేట్ వివరాలు నమోదు చేయాలి. విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేది కనిపిస్తాయి, స్టూడెంట్ జెండర్, కులం, ఉపకులం ఆధార్ నంబర్ మొబైల్ నంబర్ చదువుతున్న యూనివర్సిటీ, బోర్డ్, కళాశాల పేరు, ఊరు, నమోదు చేసి సబ్మిట్ చేయాలి అనతరం డెమో గ్రాఫిక్ ధృవీకరణ ఫెయిల్ ఐతే దాని ప్రకారం ఆధార్ లో మార్పులు చేసి ధృవీ కరించుకున్న దరఖాస్తు నంబర్ వస్తుంది. తర్వాత రెండో దశకు ఆ వివరాలతో మీ సేవ కేంద్రానికి వెళ్లి బయో మెట్రిక్ పూర్తైన తర్వాత విద్యార్థి వివరాలు ఈ-పాస్-వెబ్సైట్ లో దరఖాస్తులు అప్లోడ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హాజరవుతారని పేర్కొన్నారు. , జిల్లాలోని ప్రభుత్వ ప్రభుత్వ గుర్తింపు పొందిన జూనియర్, డిగ్రీ కళా శాలల ప్రధానాచార్యులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి సమావేశానికి వివిధ కళాశాలల ప్రధానా చార్యులు హాజరు కావాలని కోరారు.

21వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ .. సబ్‌జూనియర్ పోటీలకు గురుకులం విద్యార్థులు



నవ తెలంగాణ - ధన్వాడ

ఈ నెల 22 నుంచి 24 వరకు మూసాపేట్ మెదక్ జిల్లాలో జరిగే 21వ తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జట్టు తరపున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న 1)ఉదయ్ కిరణ్ 2)కార్తీక్ 3)ఓంకార్4) అరవింద్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాజారాం , పీడీ డా. రామ్మోహన్ గౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. వీరి ఎంపిక పట్ల గిరిజన గురుకుల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సాం బయ్య నాయక్ పీ అంజనేయులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు.

నెట్ బాల్ పోటీలకు.. మినీ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు..

ఈ నెల 23 నుంచి 25 వరకు మహబూబాబాద్ జిల్లాలోని కాల్వాల్లో జరిగే 68వ తెలంగాణ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య 17 సంవత్సరాల లోపు బాల బాలికల అంతర్ జిల్లాల నెట్ బాల్ పోటీలకు ఉమ్మడి మహ బూబ్‌నగర్ జట్టు తరపున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులం మినీ స్పోర్ట్స్ అకాడమీ లో చదువుతున్న గణేష్, వంశీచంద్, సిద్దు , శివకుమార్ ,కిషోర్,సతీష్‌లు ఎంపికయ్యారని స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. వీరి ఎంపికల పట్ల పిడి (కోచ్) డా.రామ్మోహన్ గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబయ్య నాయక్ , పీఈటీ ఆంజనేయులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి : తపస్

నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధ్యాయులపై సస్పెండ్ ఎత్తివేయాలని తపస్ జిల్లా సమన్వయకర్త సురేష్, మురళి , మండల అధ్యక్షుడు కృష్ణ అన్నారు. తపస్ మండల అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో మాగనూరు పాఠశాలలో మధ్యాహ్న భోజన లోపానికి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం పట్ల తపస్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు శు క్రవారం మండల కేంద్రమైన ఊట్కూ ర్‌తో పాటు మొగ్దంపూర్.నిల్ గుర్తి చిన్న పొర్ల పెద్ద పొర్ల తిప్రస్ పల్లి బిజ్వార్ గ్రామాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో జరిగిన నిరసన కార్యక్రమంలో తపస్ జిల్లా సమన్వయ కర్త సురేష్ మురళీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు చెప్పా లా లేదా వంట చేయాలా అనే అయోమయ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. మాగనూరు ఘటనకు బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను వెం టనే విధుల్లోకి తీసుకోవాలని మధ్యా హ్న భోజన బాధ్యతల నుంచి ఉపా ధ్యా యులను పూర్తిగా మినహాయించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లు అమ్మ ఆదర్శ కమిటీకి లేదా అక్షయపాత్రకు అప్పగించి ఉపాధ్యా యులను పూర్తిగా బోధన అంశాలకే వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో తపస్ మండల కార్యదర్శి గోపాల్, నర్సింగప్ప, రాములు, వెంకటేష్, విజయలక్ష్మి,బన్నేశ్, కిరణ్, నరసింహ, పారిజాత, మాధవి, వసుంధర, శిరీష, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మాగనూరు పాఠశాలలో మధ్యాహ్న భోజన లోపానికి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం పట్ల తపస్ జిల్లా శాఖ పిలుపు మేరకు శుక్రవారం మక్తల్ మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయం లో ఉపా ధ్యాయులు నల్లబడ్జీలతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలం గాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల గౌరవ అధ్యక్షులు ఆత్మార్ నర్సిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యా యులు వెంకటయ్య గౌడ్ రమేష్ కుమార్,శివరాజ్,సురేష్,మదన్ ఉపాధ్యాయులు నరేష్ కుమార్, ఏల్లప్ప,వెంకటేష్, శివకుమార్ ,రమేష్, ,ప్రవర్ధన్, రాజేష్, మారుతి, పూజిత, శిరీష, పొన్నమ్మ తిరుమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - క్రిష్ణా

మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం అన్యాయమని క్లస్టర్ హెడ్మాస్టర్ గణేష్ సింగ్ అన్నారు. శుక్రవారం గుడేబల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు ఆహారం కలుషితం అయిన కారణంగా ఉపాధ్యాయులను బాధ్యులు చేస్తూ గౌరవ డీఈవో అబ్దుల్ ఘనిని, మండల విద్యాధికారి మురళీధర్ రెడ్డిని,మధ్యాహ్న భోజనం ఇంచార్జ్ ఉపాధ్యాయులు బాబు రెడ్డిలను సస్పెండ్ చేయడం అన్యాయమని జీహెచ్ఎం గణేష్ సింగ్ అన్నారు. మధ్యాహ్న భోజన బాధ్యతల నుంచి ఉపాధ్యా యు లను తప్పించి బోధనకు పరిమితం చేయాలని ఆ యన కోరారు. మధ్యాహ్న భోజనం పథకంను అక్షయ పాత్ర ఫౌండేషన్ కు బాధ్యతలు ఇవ్వాలని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు తిరుమలరావు,ఆనంద, చంద్రశేఖర్, అర్జున్, రాజన్న, నర్మద,శ్రీనివాసులు పాల్గొన్నారు..



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం తపస్ ఆధ్వర్యంలో మాగనూరు ఘటన బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మధ్యాహ్న భోజన బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని, సస్పెన్షన్ కి గురైన డీఈవో, జీహెచ్ఎం ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలలో మరికల్ జీహెచ్ఎం నాగరత్నమ్మ, సీఆర్పీ అరుణ, ఎంపీ యూపీఎస్ అప్పంపల్లి ఉపాధ్యాయులు సురేష్, ఓంకారమ్మ, అనురాధ, జ్యోతి, సత్యమ్మ ,టీపీయూఎస్ మరికల్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, మండల అభ్యుదయలు శ్రీను, జీహెచ్ఎం బాల నరాయణ, చంద్రశేఖరయ్య, గోపాల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,పావన ,హనుమంతు, సుమత ,సువాసిని, కళావతి పాల్గొన్నారు.





నాణ్యత గల మధ్యాహ్న భోజనం వండించాలి

• తహసీల్దార్, ఎంపీడీవో

నవ తెలంగాణ - ఊట్కూర్

మెనూ ప్రకారం నాణ్యతగల మధ్యన భోజనాన్ని విద్యార్థులకు వండిం చాలని తహసీల్దార్ చింతా రవి, ఎంపీడీవో ధనంజయ గౌడ్ అన్నారు. శుక్ర వారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ బాలుర బాలికల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీ లించి వారు మాట్లాడుతూ నాణ్యత గల మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసిన వాటిని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండించే వాటిని పరిశీలించారు.ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చాలన్నారు. నిల్వ చేసిన బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా నిర్వాహకులకు ఉపాధ్యా యులకు పాలు సూచనలు చేశారు ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ధరూర్ మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణి లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ధరూర్ మండలానికి చెందిన 64 మంది ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడ పడుచుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా రూ.లక్ష 116 లను అందించడం జరుగుతుందన్నారు. గద్వాల నియో జకవర్గ అభివృద్ధికి అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోఅభివృద్ధి చేసుకునే విధంగా తన వంతు సహాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భా స్కర్ , కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , నాయ కులు వెంకటేశ్వర్ రెడ్డి,డీ.ఆర్ శ్రీధర్, డీ.వైరామన్న, మహబూబ్, ప్రభాకర్ గౌడ్, వీరన్న గౌడ్,దర్శెల్లి, శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి, రంగస్వామి, నాగేంద్ర యాదవ్, నాగన్న కర్రెప్ప, గోవిందు, నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెంపొందించాలి

- అదనపు కలెక్టర్ నరసింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన ప్రత్యేక స్థానం కల్పిస్తూ, వారిని చైతన్య వంతులు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ నరసింగరావు అన్నారు. డిసెంబర్ 3నఅంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు సాధికారతశాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు రన్నింగ్, ఫుట్ బాల్, క్యారమ్స్, చెస్, ట్రై సైకిల్స్ వంటి క్రీడల పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ నరసింగ రావు జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి, డీవైఎస్ఓ ఆన ంద్, దివ్యాంగుల సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కేటీదొడ్డి, మల్దకల్ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు అందజేశారు. కేటీదొడ్డి మండలంలోని సరో జకు చికిత్స నిమిత్తం రూ.60000 ,రంగప్పకు రూ.50 వేలు ,పెద్ద జయ న్నకు రూ.44 వేలు, సునీతకు రూ.37,500లు, నాగలక్ష్మికి రూ.28వేలు,తిరుమలేష్‌కు రూ.24వేలు, నారాయణమ్మకు రూ.22 వేలు, నీలప్పకు రూ. 22వేలు, సునీతకు రూ. 19వేలు, చిన్న పల్లెన్నకు రూ.18500లు, తాయమ్మకు రూ.16వేలు,లక్ష్మీకి రూ.16వేలు, నాగమ్మకు రూ.10వేలు అందజే శారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, చక్రధర్‌రావు, మాజీజెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామ కృష్ణ నాయుడు, వెంకన్న గౌడ్, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, శేఖర్, నాగేంద్ర యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి , మాజీ ఎంపీపీ రాజారెడ్డి , మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ ఎంపీపీ సత్య రెడ్డి, చక్రంరెడ్డి, తుమ్ కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు శుక్రవారం సందర్శించి పరిశీ లించారు.ఈ సంద ర్భంగా ఆయన కళాశాల ప్రిన్సిపల్ గుంటి గోపీల తను అధ్యాపకుల విద్యార్థుల ఉపస్థితి గురించి తెలుసుకున్నారు. అలాగే సిలబస్‌పై తెలుసుకొని త్వరగా పూర్తిచేయాలని సూచించారు.అనంతరం అధ్యాపకులతో సమావేశం నిర్వ హించి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల ఫలితాలను పరిశీలించి తక్కువ మా ర్కులు వచ్చిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంతే గాక ఇంటర్మీడియట్ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యవిజ్ఞానం ప్రాముఖ్యతను కథల రూపకంగా వివరిస్తూ విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. గ్రూప్-1 వంటి పోటీ పరీక్షల పట్ల అవగా హన కల్పిస్తూ,భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యాధికారిని ప్రిన్సిపాల్ గుంటి గోపీలత శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు గీతాంజలి, జ్యోతి, పుష్పావతి , కవిత , రాణి , రమ్యశ్రీ , శ్యామ లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిరాక్స్ నాయకులారా జాగ్రత్త

- కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్



నవతెలంగాణ - ధరూర్

కాంగ్రెస్ పార్టీ జిరాక్స్ నాయకులారా జాగ్రత్త అని కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ హెచ్చరించారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని సరితా తిరుపతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీరు నిజంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ఉంటే, రండి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని, రాష్ట్రంలో చేపట్టిన కాంగ్రెస్ మహిళ సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. అలజడులు మాత్రం సృష్టించొద్దని అన్నారు.. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జిరాక్స్ కాంగ్రెస్ నాయకుల్ని ప్రజలు నమ్మబోరని అన్నారు. కాంగ్రెస్‌లో చేరాం అనుకునే మీరు, అధిష్టానం దగ్గర కూర్చొని, ప్రత్యేక నిధులు తెచ్చుకొని, గద్వాలను అభివృద్ధి చేయాలని, అంతేకానీ ప్రజల మధ్యన తగువులు పెట్టడం సరికాదని హితవు పలికారు. మీకు ధైర్యం ఉంటే కాంగ్రెస్ కండువా కప్పుకొని మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు చేయించాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పూడూరు ఈశ్వర్, అల్వాల రాజశేఖరరెడ్డి, సీసాలు వెంకటరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బ్రైట్ స్టార్ విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ - అయిజరూరల్

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థి ఎంపికయ్యా రు మండల కేంద్రంలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి కృప సాగర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. నవంబర్ 23.24.25. తేదీలలో హైదరాబాద్ దోమలగూడ హై స్కూల్లో జరగబోయే 68వ స్కూల్ గేమ్స్ ఖో - ఖో అండర్ 14 బాలురు విభాగంలో విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ జెపి ఎస్తేరు, అకాడమిక్ డైరెక్టర్ పి దివ్య జ్యోతి, అభినందించారు విద్యార్థి ఎంపిక కు కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు సుబ్బన్నను అభినందించారు.

పశుగ్రాసం దగ్ధం

నవతెలంగాణ - అయిజ రూరల్

అయిజ మండలం సంకాపురంలో శుక్రవారం విద్యుదాఘాతానికి పశుగ్రాసం దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి.. సంకాపురం గ్రామానికి చెందిన నరసింహులు గట్టు మండలం మాచర్ల నుంచి పశుగ్రాసాన్ని (వరిగడ్డి) కొనుగోలు చేసి ట్రాక్టర్ పై తీసుకొస్తున్నాడు. సంకాపురం గ్రామ సమీపంలో విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధమైంది. డ్రైవర్ రామకృష్ణ అప్రమత్తమై ట్రాలీలో ఉన్న గడ్డిని లిఫ్ట్ సాయంతో కిందకు తోసేశాడు. దీంతో ప్రమాదం నుంచి ట్రాక్టర్ను కాపాడాడు. ప్రమాదంలో రూ. 10 వేల విలువచేసే పశుగ్రాసం దగ్ధమైందని రైతు నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగాల భర్తీకి.. దరఖాస్తు చేసుకోండి

జోగులాంబ గద్వాల : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జోగులాంబ గద్వాల్‌లో స్టెనో/టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, చైర్మన్,జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి గంటా కవితాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో /టైపిస్ట్ 1 (జనరల్),రికార్డ్ అసిస్టెంట్ 1 పోస్ట్ (జనరల్) డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీకి అభ్యర్థులు దరఖాస్తులు రిజిస్టర్డ్ పోస్ట్ లేదా కూరియర్ ద్వారా ఈ నెల 28 సాయంత్రం 5 గంటలలోగా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,న్యాయ సేవా సదన్, జిల్లాకోర్టు ప్రాం గణం జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులపై స్టెనోగ్రాఫర్, రికార్డు అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు అని స్పష్టంగా రాయాలన్నారు. స్టెనోగ్రాఫర్/టైపిస్టు పోస్టుకు అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఆర్ట్స్, సైన్స్, కామర్స్ లేదా న్యాయశాస్త్రంలో డిగ్రీ సాధిం చాలన్నారు. అలాగే, టైపింగ్, షార్ట్ హ్యాండ్ (120 wpm)లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని అన్నారు. రికార్డు అసిస్టెంట్ పో స్టుకు 10వ తరగతి లేదా దానితో సమానమైన విద్యార్హత అవసరమని అన్నారు. దీంతోపాటు ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.800,ఎస్సీ,ఎస్టీలు రూ.400 డీడీ రూపంలో ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథా రిటీ, జోగులాంబ గద్వాల్ పేరున చెల్లించి డీడీ జతపర్చాలని పేర్కొన్నారు. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఓరల్ ఇంట ర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు, వివరాలకు (https://ecourts.gov.in/JogulambaGadwal) సంప్రదించాలన్నారు.

వెనుకబడిన కులాల సమస్యలను పరిష్కరించాలని..

బీసీ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో శుక్రవారం రాష్ట్రంలో వెనుకబడిన కులాలు సామాజికంగా విద్యాపరంగా స్థితిగతులను సమస్యను పరిష్కరించ నిర్వహించిన సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గం వివిధ కులాలు బోయ వాల్మీకి ,తెలుగు ముదిరాజ్, వడ్డెర, రజక, కుమ్మరి, ఉప్పరి కుల సంఘం నాయకులు లతో కలిసి బీసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల ప్రాంతంలో బీసీలు వెనుకబడి కులాలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకి సామాజిక వర్గం కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. గతంలో అసెంబ్లీ సమావేశంలో కూడా వాల్మీకి జాబితాలను ఎస్టీ జాబితా చేరాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని కోరారు. బీసీ కమిషనర్ గారు వాల్మీకి ఎస్టీ జాబితాలో చేర్చే విధమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి త్వరగానే తీసుకువెళ్లి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని కమిషనర్ కు కోరారు. అదేవిధంగా మా ప్రాంతంలో ముదిరాజ్ కులస్థులు కూడా చాలా వెనుకబడి వారికి సరైన వసతికి లేక కులవృత్తి పైన ఆధారపడి ఉన్న వారికి ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. వారికి సరైన సౌకర్యాలు లేక అదే విధంగా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందలేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. బీ సీ (డీ) నుంచి బీసీ(ఏ)లోకి మార్చాలని కోరారు. ముదిరాజ్ కులస్తులకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి ప్రభుత్వం తరఫున ఆర్థిక రుణాలను మంజూరు చేయించాలి ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్లి త్వరగా వీరి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ద్వారా కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వడ్డే,రజక కుమ్మరి ఉప్పరి కుల కూడా కుల గణము ను చేసి కుల వృత్తుల పైన ఆధారపడి జీవిస్తున్న వారికి కూడా ప్రభుత్వం తరఫున ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహం కల్పించాలి. వారి సమస్యలను త్వరగా ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి వారిని కూడా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మీ ద్వారా కోరడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన కుల గణన క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ కులానికి సంబంధించిన వారి పూర్తి వివరాలను సేకరించి అన్ని కులాలను అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఫెడోంషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

హక్కులు సాధించేవరకు పోరాడుదాం

- రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల పిలుపు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకగా ఈనెల 26 వ తేదీన దేశవ్యాప్తంగా నిరసనకు పిలుపు ఇవ్వడం జరిగిందని, దీన్ని ఈ జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు కార్మికులు భారీ సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఈరోజు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా కార్మిక రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని రైతాంగానికి ఉన్న అప్పులను మాఫీ చేయాలని, కార్మికుల కొత్త కోడ్ లను రద్దుచేసి, కనిసవేతన చట్టం ప్రకారం సమాన పనికి సమాన వేతనం సుప్రీం కోర్టు నిర్ణయం ప్రకారం ఇవ్వా లని తదితర డిమాండ్లతో ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నరసింహ, కృష్ణ, రైతు సంఘం నాయకులు గోపాల్ రావు,వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్న, రాజు , ఏఐటీయూసీ జిల్లా నాయకుడు కాశీం తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని రైతు సంబురాలు ప్రాంగణంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాలతో సింగల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి, తిమ్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్దకే వచ్చి వరి ధాన్యం కొనుగోలు చేసేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ .2320 ముతక ధాన్యానికి రూ .2300 చొప్పున ఖరీదు చేస్తుందని, సన్నబియ్యానికి క్వింటాల్‌కు రూ .500 బోనస్ ఇస్తుందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి పొట్టు, మట్టి పేళ్లలు లేకుండా తీసుకు రావాలన్నారు. రైతులు వారి ఆధార్ , అకౌంట్ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, సీతారామరెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, చక్రధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు నరేందర్, యాకోబు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, తిమ్మరాజు, డైరెక్టర్ మల్దకల్, లక్ష్మణ్ నాయక్, పరశు రాముడు, రాజు, సింగల్ విండో సిబ్బంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరిని చంపేస్తాంటూ బెదిరించిన మహేందర్‌గౌడ్‌ను అరెస్టు చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్‌కుమార్





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలో జరుగుతున్న ఇసుక మాఫియాపై ఓ పత్రికలో ఇసుక మాఫియా ఎలా నడుస్తుందో ఆధారాలతో కథనం రాస్తే మహేందర్ గౌడ్ అనే వ్యక్తి ఓ విలేఖరికి ఫోన్ చేసి నీ అంతు చూస్తాం, నిన్ను ఈ భూమి మీద లేకుండా చేస్తాం, నీ బొక్కలు పొడి చేస్తాం అంటూ నోటికి చెప్పలేని భాషను ప్రయోగిస్తూ తిట్టిన ఇసుక మాఫియా మహేందర్ గౌడ్ ను తక్షణమే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని, ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మొత్తం ఈ ఇసుక మాఫియా వెనక గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఉన్నాడని మహేందర్ గౌడ్ గద్వాల మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్‌కు స్వయానా మేనల్లుడు అని, ప్రతాప్ గౌడ్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి ప్రధాన అనుచరుడు అని, అదేవిధంగా మహేందర్‌గౌడ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బావమరిదికి ప్రధాన శిష్యుడు అని కాబట్టి మహేందర్ గౌడ్ ఇసుక మాఫియా వెనుక గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఉన్నాడని ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన జర్నలిస్టులపై ఈరకంగా బెదిరించడం దారుణమని తీవ్రంగా కండించారు. పత్రిక విలేఖరికి ఇసుక మాఫియా ద్వార ప్రాణహాని ఉందని అతనికి ఏమీ జరిగినా అధికార పార్టీ నాయకులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని గద్వాలలో జర్నలిస్టులకు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందని పేర్కొన్నారు.

జర్నలిస్టుపై బెదిరింపులకు ఖండన

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు

జిల్లాలో జరుగుతున్న ఇసుక మాఫియాపై నిన్న ఓ పత్రిక లో ఇసుక తరలింపులో నయాదందా అనే శీర్షికతో వార్త రాసినందుకు విలేఖరిపై దౌర్జన్యంగా బెదిరింపులకు గురి చేసిన ఇసుక మాఫియా వ్యాపారి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను సమాజానికి తెలియజేయడానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పనిచేస్తున్నారని అలాంటి పత్రికా మీడియా సోదరులపై అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్న ఇసుక మాఫియా వ్యాపారి ఫోన్లో బెదిరింపులకు గురిచేసి ,దౌర్జన్యాలకు పాల్పడటం ప్రజాస్వామ్య బద్ధంగా మంచి పద్ధతి కాదన్నారు. దీనిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని విలేఖరి పై ఫోన్లో దౌర్జన్యంగా బెదిరింపులకు పాల్పడిన వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆకస్మీకంగా ప్రాథమిక పాఠశాల తనిఖీ

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఎల్కూర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సురేష్ శుక్రవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు.ప్రార్థనా సమయానికి హాజరై ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు ,తదితర రికార్డులు , ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల అభ్యాసనను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదే విధంగా విద్యార్థులు రాసిన వర్క్ బుక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన విషయంలో ఖచ్చితంగా వంట గది పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన కూరగాయలు మాత్రమే వంటకొరకు ఉపయోగించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని, మూడు గుడ్లు విద్యార్థులకు తప్పని సరిగా అందించాలని వంట ఏజెన్సీ , ప్రధానోపాధ్యాయుడికి సూచించారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ..

మాజీ జెడ్పీ చైర్ పర్సన్

నవతెలంగాణ - ధరూర్

హైదరాబాదు నగరంలోని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ మర్యాద పూర్వకంగా కలిసి త్వరలోనే గద్వాల మెడికల్ కాలేజ్, కేటిదొడ్డి మండలం కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రారంభోత్సవం ,ఐటీఐ కళాశాల అసంపూర్తి పనుల అభివృద్ధి పనులను చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి చర్చించి, గద్వాల పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనకు సీఎం చేతులమీదుగా ప్రారంభించాలని కోరారు..

రాజకీయ వేదికలుగా.. ఐకేపీ కేంద్రాలు

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు కురువపల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలు రాజకీయ వేదికలుగా మారాయని బీఆర్ఎస్ జిల్లానాయకులు కురువ పల్లయ్య అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని సబ్ స్టేషన్ వెనుక ఉన్న వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన వరి ధాన్యానికి తక్షణమే డబ్బులు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాల దగ్గర ఘర్షణ లేకుండా రైతులకు న్యాయం చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పది ఏళ్లు కొనుగోలు కేంద్రాల దగ్గర ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యంను కొనుగోలు చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కొనుగోలు కేంద్రాలు రాజకీయ వేదికలుగా మారడం సిగ్గు చేటన్నారు. గురువారం గద్వాల మండలంలోని బీరెల్లి కొనుగోలు కేంద్రం దగ్గర ఘర్షణ వాతావరణం ఏర్పడడం వల్ల రైతులకు ఇబ్బందిగా మారి వరిధాన్యం కొనుగోలు ఆగిపోవడం దురదృష్టకరమన్నారు. అబద్ధపు వాగ్దానాలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి వరిపంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అమలు చేసిన తరువాతనే వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చిన ధాన్యంను వచ్చినట్టు కొనుగోలు చేయాలన్నారు. వాతావరణం పరిస్థితుల దృష్ట్యా వర్షం వస్తే రైతులకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. రైతులను మోసం చేయకుండా నిష్పక్షపాతంగా కొనుగోలు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా వరికి బోనస్ ఇవ్వకుండా నట్టేట ముంచి రైతుల విజయోత్సవాలు చేయడం ముఖ్యమంత్రికి సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కురుమన్న, వెంకటన్న, జయమ్మ, మాధవ్, రాజు, రమేష్ రవి, రాజశేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నర్సింహులు ముదిరాజ్‌కి ఇర్కిచేడు ముదిరాజ్ యువకులు బాణసంచా కాల్చి స్వాగతం పలికారు. కేటీదొడ్డి మండలం, ఇర్కిచెడు గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఇర్కిచెడు గ్రామ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో తెలుగు ముదిరాజ్ జెండా ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్, గద్వాల్ తాలూకా అధ్యక్షులు జగదీష్, గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవయి నరసింహ, నందిన్నె రాఘవేంద్ర,గువ్వల గోపాల్,చాపల చిన్న, ఇర్కిచేడు గ్రామ సొసైటీ అధ్యక్షులు జానప్ప, గ్రామ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చంద్ర, గ్రామ ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

గట్టుమండలానికి పూర్వవైభవం తీసుకురావాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలానికి పూర్వ వైభోగం వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో వెలసిన అంబా భవానీ జాతర సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి విచ్చేసిన డాన్స్ మాస్టర్, డాన్సర్స్ చేసి డాన్సులు మిమిక్రీ ఆర్టిస్ట్ నిర్వహించిన కార్యక్రమాన్ని ఎ మ్మెల్యే తిలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గట్టు మండ లంలో మండల ప్రజలకు ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో అంబా భవాని జాతర ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , మాజీ ఎంపీపీ జై విజయ్ కుమార్, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి , వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు మోహన్ గౌడ్, రాముడు , సంతోష్ , రాజప్ప, వంటభాస్కర్, ఆలీ, సురేష్ రంగస్వామి , రామకృష్ణ నాయుడు, గోవి ందు , నర్సింహులు , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- కొమ్ముల ప్రవీణ్ రాజ్



నవతెలంగాణ - గట్టు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదలచేయాలని, స్కాలర్‌షిప్ ఫీజులు పెంచాలని తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు పూర్తయిన సర్టిఫికెట్లు రాకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సర్టిఫికెట్లు, ఫీజు బకాయిలు రాక విద్యార్థులు ఉన్నతచదువులకు దూరమవుతున్నారని, ఉద్యోగాలు పొందలేక ఆందోళన గురవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ స్కాలర్‌షిప్పులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసే పరిస్థితి నెలకొందని, తక్షణమే విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఫీజులను పెంచి విద్యార్థులను చదువుకు దగ్గర చేయాలని కోరారు. రాష్ట్రంలో విద్యార్థులకు సరైన విద్య అందాలంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు రావలసిన నిధులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో నీల నరసింహులు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.